సీనియర్ సిటిజన్స్‌కు సహకారం

మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 7 : సీనియర్ సిటిజన్స్‌కు తనవంతు సహకారం అందజేస్తామని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ... సీనియర్ సిటిజన్స్‌కు ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే.. పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పలువురు సీనియర్ సిటిజన్స్‌ను సన్మానించారు. అనంతరం అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

దమ్మాయిగూడ మున్సిపాలిటీలో సీనియర్ సిటిజన్స్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

కీసరలో స్వాముల ఇరుముడి కార్యక్రమం

కీసర, జనవరి 7: కీసర మండలం అయ్యప్ప స్వాముల శబరిమల యాత్రలో భాగంగా చీర్యాల్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. చీర్యాల్ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు, జడ్పీ వైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్ ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రకు వెళ్లారు. కార్యక్రమంలో చీర్యాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేతలు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా గుట్టల మల్లన్న జాతర

మేడ్చల్ : మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని గిర్మాపూర్‌లో ఉన్న గుట్టల మల్లన్న జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఉత్సవాల్లో భాగంగా మల్లన్న కల్యాణ మహోత్సవం నిర్వహించారు. జాతర సందర్భంగా గిర్మాపూర్ వాసులు భక్తి శ్రద్ధలతో బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామి వారికి సమర్పించుకున్నారు.ఎల్లమ్మ తల్లికి ఒడి బియ్యాన్ని సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మహేశ్, నా యకులు సత్యనారాయణ, నాగేందర్, సత్యనారాయణ, జనార్దన్ రెడ్డి, ఆంజనేయులు,ఆనంద్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

మచ్చ బొల్లారం డివిజన్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జనవరి 7: నియోజకవర్గంలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మచ్చ బొల్లారం డివిజన్‌లోని హెచ్ఎంటీ ఆఫీసర్స్ కాలనీ, చిన్నన్న తోట, ఓల్డ్ అల్వాల్, ఫాదర్ బాలయ్య నగర్, ఓం సాయి కాలనీల్లో ఎమ్మెల్యే పాదయాత్ర చేసి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీల్లోని అంతర్గత రోడ్లపై గుంతలు పడ్డాయని, స్థానికులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామన్నారు.కాలనీల్లోని రోడ్లు, డ్రైనేజీపై అధికారులతో సర్వే చేయించి నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. నిధులు మంజూరైన వెంటనే అభివృద్ధి పనులను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోలి రమేశ్, పరమేశ్, పవన్‌కుమార్, హబీబ్, కిశోర్, కృష్ణగౌడ్, శేఖర్, కృ ష్ణమాచారి, వాసు యాదవ్, సిద్ధయ్య, తదితరులు పాల్గొన్నారు.

బొల్లారంలో ఉచిత వైద్య శిబిరం..

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బొల్లారంలోని వీబీ సిటీ కమ్యూనిటీలో సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి, సురేందర్ రెడ్డి, రాపర్తి రమేశ్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT & SESSIONS JUDGE: MEDCHAL MALKAJGIRI COURTS:: AT MALKAJGIRI
E.P.No. 67 of 2023
(Old Number EP No. 89/2017 on the file of III A.D.J. Ranga Reddy District, at L.B.Nagar)
Between:
Saket Engineers Pvt. Ltd., ...Decree Holder
AND
Mrs. Baljit Kaur ...Judgment Debtor
To
Mrs. Baljit Kaur, W/o. Sri. Balvinder Singh, Aged about 36 years, Occ: Business, R/o PCH Business, 103,104,105/B, 106 & 107, Maheshwari Chambers, 1st Floor, Somajiguda, Hyderabad. ...Judgment Debtor

NOTICE
Please take notice that the above Execution Petition filed by the above named Decree Holder against you, got transferred to the Court of the Hon'ble Principal District & Sessions Judge, Medchal Malkajgiri District at Malkajgiri from the Hon'ble III District & Sessions Judge, R.R.District at L.B.Nagar and further got renumbered as E.P.No.67 of 2023.
So, as per the Orders of the Hon'ble Court, this is to give Notice to you, that you are directed to appear before this court on the 29th Day of January, 2024, in default of your appearance the above Execution Petition will be heard and determined in your absence.
//BY THE ORDER OF THE HON'BLE COURT//
Sd/- G.A.Padmanabha Rao,
Counsel for Decree Holder,
11-12-222, Road No.4,
Sri Ramakrishnapuram, Hyderabad-500 102. Cell No. 9885836922

మధురానగర్‌లో అందమైన రంగవల్లులు

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నేరేడ్‌మెట్ డివిజన్ మధురానగర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో పలువురు మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమతారెడ్డి , కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి హాజరై.. పోటీల్లో మహిళలు వేసిన ముగ్గులను తిలకించి అభినందించారు. మహిళల ప్రతిభను వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకే కాకుండా పాల్గొన్నవారికి కన్సోలేషన్ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

– నేరేడ్‌మెట్, జనవరి 7

కులాల మధ్య చిచ్చు పెడితే సహించం

మల్కాజిగిరి, జనవరి 7: కులాల మధ్య చిచ్చు పెడితే సహించేది లేదని మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు రామ్మూర్తి అన్నారు. ఆదివారం మల్కాజిగిరి సర్కిల్ నేరేడ్‌మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో మాల మహానాడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి మాట్లాడుతూ.. ఏబీసీడీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జాతీయ ఉపాధ్యక్షుడిగా ముత్తమాల పుల్లయ్య, జాతీయ కార్యదర్శులుగా కాసర్ల యాదగిరి, మాదాసు మహేందర్, మోహర్‌బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సోగల కృష్ణయ్య, కట్ట సైదులు, ప్రధాన కార్యదర్శులుగా దాసరి నాగేశ్వరరావు, శేఖర్, సంయుక్త కార్యదర్శులుగా రమేశ్ బాబు, పెద్ద లక్ష్మీపతి భాస్కర్, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా రాజు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా మూర్తి రామ్మోహన్‌ను ఎన్నుకున్నారు.

విరాహత్ అలీకి సన్మానం...

సీనియర్ పాత్రికేయులు విరాహత్ అలీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శ్రీరామానుజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మీర్‌పేట హెచ్‌బీకాలనీ, మల్లాపూర్ కార్పొరేటర్లు జె.ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ రామారావు, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరై సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ధనుంజయ, స్థానికులు పాల్గొన్నారు.

– కాప్రా, జనవరి 7

ప్రతిభ పెంపునకు పోటీలు దోహదం

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 7 : విద్యార్థులు ప్రతిభ పెంపొందించుకోవడానికి పోటీలు దోహదం చేస్తాయని సెరినిటి పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగారెడ్డి, నిర్వాహకుడు ఉపేందర్ రెడ్డి అన్నారు. పాఠశాలలో విద్యార్థులను 8 జట్లుగా విభజించి ఐపీఎల్ మాదిరిగా మ్యాథ్స్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మ్యాథ్స్ పైరేట్స్ అత్యున్నత ప్రతిభను కనబర్చి విజేతగా నిలిచింది. విజేతలకు ఆదివారం బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలి..

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 7 : మండల పరిధిలోని చౌదరిగూడ రోటర్‌డ్యాం ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకార మంత్రిత్వ శాఖ విభాగం అధికారి శ్రీకర్ హాజరై మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ విజయ సింహారెడ్డి, డైరెక్టర్ శ్వేతారెడ్డి, ప్రిన్సిపాల్ రూపారెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న కౌన్సిలర్ మమతాకృష్ణారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 7 : నాగారం మున్సిపాలిటీ కౌన్సిలర్ మమతా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తన వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన మహిళలకు బహుమతులను ప్రదానం చేశారు.

- పీర్జాదిగూడ : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 25వ డివిజన్ విహారిక, శ్రీ సాయినగర్, సాయిహిల్స్, క్రాంతి కాలనీల్లో కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం బహుమతులు ప్రదానం చేశారు.
- మల్కాజిగిరి : ఆనంద్‌బాగ్‌లోని బృందావన్ గార్డెన్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్, నిర్వాహకులు,మహిళలు పరిశీలించారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు.

నూతన కార్యవర్గం..

కీసర, జనవరి 7: అంబేద్కర్ సంఘం మండల నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు కీసర సీఐ, ఎస్సైలను కలిశారు. ఆదివారం అంబేద్కర్ సంఘం మండలం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్‌లతో పాటు పలువురు కార్యవర్గ నేతలు.. 102 వారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల నాయకులు పెంటయ్య, మల్లేశ్, బాల్‌రాజ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు మహిళా కన్వీనర్ ఎంపిక

నేరేడ్‌మెట్, జనవరి 7: మాలల హక్కుల కోసం పాటుపడుతామని మాల మహానాడు రాష్ట్ర మహిళా కన్వీనర్ సీ ఇంద్రచంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మాల మహానాడు మహిళా కన్వీనర్‌గా ఎంపికైన మల్కాజిగిరి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ సీ ఇంద్రచంద్రశేఖర్‌ను జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్ అభినందించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

రామంతాపూర్, జనవరి 7 : రామంతాపూర్ వీరశైవ లింగాయత్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం సత్య నారాయణ స్వామి దేవాలయంలో కార్పొరేటర్ కక్కిరేణి చేతన, బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కోట గుండప్ప, ప్రధాన కార్యదర్శి సంకూరి కుమారస్వామి, కోశాధికారి శివకుమార్, వీరమణి, దినేశ్ పాటిల్, శివశరణప్ప, బద్రీనాథ్, రాజప్ప , శివకుమార్, సోమేశ్, జయరాం, రుద్రకుమార్ పాల్గొన్నారు.

28న ఘట్‌మైసమ్మ జాతర

ఘట్‌కేసర్, జనవరి 7 : ఘట్‌కేసర్ గ్రామ దేవత ఘట్‌మైసమ్మ జాతరను ఈనెల 28న జరుపుకోవాలని గ్రామస్తులు నిర్ణయించారు. మొదట ఈ నెల 21వ తేదీని నిర్ణయించినా, అనివార్య కారణాల వల్ల ఈనెల 28వ తేదీన నిర్వహించాలని ఆదివారం గ్రామ పెద్దల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 21న గ్రామ పండుగను జరుపుకొని, 28న ఘట్‌మైసమ్మ జాతరను జరుపుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్, ఈఓ భాగ్యలక్ష్మి, వైస్ చైర్మన్ మాధవ రెడ్డి, మాజీ ఎంపీపీ బండారి దాసు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతలు

అయోధ్య శ్రీరాముడి అక్షింతల వితరణ కార్యక్రమం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ, కీసర మండలంలో సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, మేడ్చల్ పట్టణంలో ఆదివారం శ్రీరామతీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మేడ్చల్ పట్టణంలోని పలు వార్డుల్లో అయోధ్య రామయ్య అక్షింతల కలశ శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కలశ యాత్రకు ప్రజలు మంగళహారతులతో స్వాగతం పలికారు. మున్సిపల్ పరిధిలోని గేటెడ్ కమ్యూనిటీలో చేపట్టిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సరస్వతి మోహన్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు మహేశ్, నవపాల్, సుధాకర్ రెడ్డి, రపసాద్, రవికాంత్, కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు. *– మేడ్చల్ జోన్ బృందం, జనవరి 7*

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

జవహర్‌నగర్, జనవరి 7: బహిరంగ ప్రదేశాల్లో పేకాట ఆడుతున్న స్థావరాలపై జవహర్‌నగర్ పోలీసులు దాడి చేశారు. 7సెట్ల పేక ముక్కలు, 17వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం కథనం ప్రకారం... జవహర్‌నగర్‌లోని డెంటల్ కాలేజీ సమీపంలో బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. నలుగురు నిందితులు శేఖర్, సాయికుమార్, సాయిప్రకాశ్, శ్రీనును అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

శామీర్‌పేట, జనవరి 7 : రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.ఈ ఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...హైదరాబాద్ నుంచి జగిత్యాల్‌కు ఆర్టీసీ బస్సు బయలుదేరింది. ఈ క్రమంలో శామీర్‌పేట మండలం తుర్కపల్లి చెక్ పోస్టు చేరుకోగానే గజ్వేల్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు అతివేగంగా వెళ్తూ డివైడర్ దాటి ఆర్టీసీ బస్సును ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారులో ఉన్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా బస్సులో ఉన్న వారికి ఎలాంటి గాయాలు కాలేదు. గాయపడిన నలుగురిని ఆర్‌వీఎం దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నూతన్‌కల్‌లో గంజాయి పట్టివేత

మేడ్చల్, జనవరి 7 : మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ ఇంటిపై ఎస్‌వోటీ పోలీసులు దాడి చేసి మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌కు చెందిన జలాలుద్దీన్ సిద్ధిఖీ నూతన్‌కల్‌లో నివాసముంటూ లేబర్ కాంట్రాక్టర్ పనులు నిర్వహిస్తున్నాడు. బీహార్‌కు చెందిన గోపాల్ సింగ్, ఔరంగాబాద్‌కు చెందిన భాగ్యశ్రీ వికాస్ బార్దే, ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రికి చెందిన ప్రసాద్‌తో కలిసి గంజాయిని విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు జలాలుద్దీన్ సిద్ధిఖీ ఇంట్లో తనిఖీలు నిర్వహించగా 3 కిలోల 115 గ్రాముల గంజాయి లభ్యమైంది. బాధ్యులైన ముగ్గురిని అదుపులోకి తీసుకోగా ప్రసాద్ పరారీలో ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను ఆదివారం తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్య మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. జవహర్‌నగర్ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్‌రామ్, కురుమసంఘం రాష్ట్ర నాయకులు ఉన్నారు.

– జవహర్‌నగర్, జనవరి 7

విద్యార్థులకు క్రీడా పోటీలు

మేడ్చల్, జనవరి 7 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం యూత్ ఫర్ సేవా హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సాంస్కృతిక, విద్యా, ఆటల పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలలు, బస్తీలకు చెందిన 3200 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం యూత్ ఫర్ సేవా వలంటీర్లు విద్యార్థులకు సహ ఫంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ నారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శబరిమలకు సైకిల్ యాత్ర

చర్లపల్లి, జనవరి 7 : ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్ ఈసీఐఎల్ నుంచి శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి అయ్యప్ప స్వాములు సైకిల్ యాత్ర చేపట్టారు. కమలానగర్‌కు చెందిన గురుస్వాములు శశిధర్‌రెడ్డి, సంతోష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడులు కట్టుకొని బయలు దేరారు.ఈ కార్యక్రమంలో స్వాములు రాము, సాయి తదితరులు పాల్గొన్నారు.

నేడు రుద్రాభిషేకం..

కీసర, జనవరి 7: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. నేడు శివుడికి ఇష్టమైన రోజు కావడంతో శివభక్తులు అధిక సంఖ్యలో కీసరగుట్టకు విచ్చేసి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోనున్నారు. స్వామి వారికి పంచామృతంతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ తెలిపారు.

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, జనవరి 7 : నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని భావనారుషి పద్మశాలి టౌన్‌షిప్‌లో పర్యటించిన అనంతరం క్యానన్ ఆగ్రో ఫుడ్ రూపొందించిన క్యాలెండర్‌ను రాష్ట్ర ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావనీమణిపాల్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కాసం మహిపాల్‌రెడ్డి, కుమారస్వామి, నాయకులు నర్సింహ, రహీం, యాకయ్య, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు శిరీషారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

నాచారం రెడ్డి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

'సీసీ'ల పాత్ర కీలకం: బండారి

నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, కుషాయిగూడ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ సాయిప్రకాశ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రామారావు, ఎస్సైలు వెంకన్న, ఏఎస్‌రావునగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి, సీసీఎస్ ప్రతినిధి పద్మారెడ్డి, కాలనీవాసులు, నాయకులు పాల్గొన్నారు.

- మల్లాపూర్ డివిజన్ మర్రిగూడలోని బస్తీ దవాఖానను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. అలాగే, బస్తీలో పర్యటించారు. మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణ, భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తోడ్పాటు అందించాలి..

ఉప్పల్, జనవరి 7 : సంఘం ప్రతినిధులు తమవంతు బాధ్యతగా సమాజశ్రేయస్సు కోసం కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం నాచారంలోని భవానీనగర్‌లో నాచారం రెడ్డి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, బీజేపీ నాయకురాలు అనితాపద్మా రెడ్డి, రెడ్డి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం...

ఉప్పల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన బండారి లక్ష్మారెడ్డిని ఆదివారం నాచారంలోని గొల్లముత్యాలుబావి కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం కాలనీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, మల్లేశ్ యాదవ్, వెంకటేశ్, విఠల్‌యాదవ్, నరసింహ, కైలాష్ పాల్గొన్నారు. అలాగే, నాచారం డివిజన్ సాయినగర్ కాలనీవాసులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని సన్మానించారు.

రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

రామంతాపూర్ : రామంతాపూర్ రెడ్డి సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

'యువ సాధికారత' పై సదస్సు

చర్లపల్లి, జనవరి 7 : చర్లపల్లి పారిశ్రామికవాడలోని న్యూక్లీయానిక్స్ పరిశ్రమలో యువ సాధికారత అంశంపై అదివారం నిర్వహించిన సదస్సును వీబీఆర్ఐటీ ప్రొఫెసర్లు శ్రీనివాస్, నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగమే కాకుండా సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణ, మహిళా భద్రత, పర్యావరణం, మాదక ద్రవ్యాల నియంత్రణ అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం పలు అంశాలపై సూచనలు చేసిన కార్మికులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యూక్లీయానిక్స్ పరిశ్రమ అధినేతలు నిశాంత్‌రెడ్డి, ధీరజ్‌రెడ్డిలతో పాటు వివిధ పరిశ్రమలకు చెందిన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన కల్పిస్తున్నాం..

చర్లపల్లి, జనవరి 7 : రాజ్యాంగంలోని హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నామని అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు తాడూరి గగన్‌కుమార్ పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ బీజేఆర్‌నగర్ కాలనీలో 81వ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి, జ్యోతిరావుపూలే, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతరత్న అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రత